




RNI : APBIL/2023/86665



# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 20 | శనివారం 8 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 20 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 8 SATURDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00


## ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 28న బడ్జెట్!



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఇక, ఫిబ్రవరి 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశా లున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

## వైసీపీలో చేరిన శైలజానాథ్ కు డొక్కా మాణిక్య వర ప్రసాద్ కీలక సూచన



అమరావతి :మాజీ మంత్రి, ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ ఈరోజు జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ... ఒక మిత్రుడిగా శైలజానాథ్ కు ఓ సలహా ఇవ్వాలనుకుంటున్నానని... వైసీపీలో విలువలు, విశ్వసనీ యతలు ఉండవని... పార్టీలో చేర్చుకునే ముందు ఎంతో ఆప్యా యంగా ఉంటారని... ఆ తర్వాత జగన్ రాజకీయ అత్యాచారం చేస్తారని చెప్పారు. వైసీపీలో ఇప్పటికే 74 మంది నేతలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని డొక్కా అన్నారు. దళితులకు ఆ పార్టీలో విలువ ఉండదని చెప్పారు. దళితులకు వ్యతిరేకంగా ఉన్న పార్టీ వైసీపీ అని వ్యాఖ్యానించారు. శైలజానాథ్ కు రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే ఆ పార్టీలో చేరకపోవడమే మంచిదని సూచించారు. కాగా, శైలజానాథ్ ను శింగనమల వైసీపీ ఇన్చార్జ్ గా ప్రకటించే అవకాశం ఉంది. ఈ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఎమ్మెల్యేగా ఎవరు గెలిస్తే... ఆ పార్టీనే అధికారంలోకి వస్తుంది. గత 30 ఏళ్లుగా ఇదే సెంటిమెంట్ కొనసాగుతోంది.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆలపాటి రాజా



అమరావతి: ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి నెలకొంది. గుంటూరు-కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా టీడీపీ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజా నామినేషన్ వేశారు. గుంటూరు కలెక్టరేట్ లో ఎన్నికల అధికారి నాగలక్ష్మికి మూడు సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి మంత్రులు నాదెండ్ల మనోహర్, పార్థసారథి, మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, కామినేని శ్రీనివాస్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ... గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆలపాటి రాజా సరైన అభ్యర్థి అని చెప్పారు. వైసీపీ పాలనలో నాశనమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి బాటలో పెడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం చరిత్రలో లిఖించబడిందని అన్నారు. జగన్ 1.0ని చూసిన ప్రజలు 2.0లో ఏం జరుగుతుందో అని భయపడుతున్నారని చెప్పారు. జగన్ ఒక అపోహలో బతుకుతుంటారని... మొన్నటి ఫలితాలు చూసి కూడా ఆయనలో మార్పు రాలేదని విమర్శించారు.

## చంద్రబాబును కలిసిన సినీ సంగీత దర్శకుడు థమన్.. అభినందించిన సీఎం



అమరావతి:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రముఖ సినీ సంగీత దర్శకుడు థమన్ కలిశారు. వీరితో పాటు చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా థమన్ కు చంద్రబాబు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. శ్రీవేంకటేశ్వరస్వామి వారి ప్రతిమను బహూకరించారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో థమన్ షేర్ చేశారు. విజనరీ నాయకుడు, మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కలిసిన ఈరోజు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చెప్పారు.తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో థమన్ ఆధ్వర్యంలో యుఫోరియా మ్యూజికల్ నైట్ జరగనుంది. ఫండ్ రైజింగ్ కోసం నిర్వహిస్తున్న ఈ మ్యూజికల్ నైట్ కోసం తమన్ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి సేవా దృక్పథంతో పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబును థమన్ కలిశారు. థమన్ చేస్తున్న మంచి పనికి ఆయనను చంద్రబాబు అభినందించారు.

## రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ:రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవక తవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగా స్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది.ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆయన ఆరోపించారు.ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను తమకు ఇవ్వాలని ఈసీని కోరామని ఆయన తెలిపారు. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా తెలుస్తుందని ఆయన అన్నారు. ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఎంతమందిని ఒక బూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేశారో కూడా తెలుస్తుందన్నారు. అయితే, దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని, అందుకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఈసీ ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.

## మహిళ సంబంధిత కేసులలో దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 07: విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శుక్రవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో డిపిఓ లో విధులు నిర్వహించే పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రింది స్థాయి సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతన సాంకేతిక విధానాన్ని అందిపుచ్చుకుంటూ గస్తీ విధులు మరింత పటిష్టం చెయ్యవలసిన అవసరం ఉందన్నారు. కేసులలో దర్యాప్తు వేగవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దర్యాప్తు అధికారి పోక్సో, మహిళ సంబంధిత కేసులలో 60 రోజుల్లోపు దర్యాప్తు పూర్తిచేసి సంబంధిత కోర్టులలో అభియోగ పత్రం దాఖలు చేయాలన్నారు. కేసులు యొక్క పురోగతికి సంబంధించిన సమాచారం ఎప్పటి కప్పుడు సి.సి.టి.ఎన్.ఎస్ లో అప్లోడ్ చెయ్యాలన్నారు. కేసుల దర్యాప్తులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉపేక్షించబోమన్నారు. గతంలో గంజాయి సంబంధిత కేసులలో పట్టుబడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. వారిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వారి వినతులకు సంబంధించిన దస్త్రాలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చెయ్యాలని డిపిఓ అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పై ఉండే మైనర్ పిఆర్‌లు, ఓఈలు సకాలంలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు. పోలీస్, డిపిఓ అధికారులు సిబ్బంది నిబద్దతతో విధులు నిర్వహించాలన్నారు. ఎవరైనా విధినిర్వహణలో అలసత్వంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఓ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయసారథి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ బాల మురళీకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు నారాయణ, విక్టర్, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జయకుమార్, ఆర్.ఐ లు మౌలుద్దీన్, శ్రీకాంత్, ఏ సెక్షన్ సూపరింటెండెంట్ కరీముల్లా కాలేషా వలి తదితరులు పాల్గొన్నారు.




## ఇదీ... జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్: షర్మిల




అమరావతి: ఇటీవలే వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి ఇంకా ఏ పార్టీలో చేరలేదు. తాను రాజకీయాలకు దూరం అని ప్రకటించినప్పటికీ, ఇటీవల ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలతో ఆయన భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజాగా, ఈ సమావేశంపై షర్మిల స్పందిం చారు. విజయసాయిరెడ్డితో చాలా విషయాలు మాట్లాడామని ఆమె పేర్కొన్నారు. జగన్ వల్ల పడిన ఇబ్బందులను ఆయన చెప్పారని వెల్లడించారు. ఆయన ఏం చెప్పారనే దాని కంటే... నా బిడ్డలకు సంబంధించిన విషయం మాత్రం నేను చెబుతా అని షర్మిల స్పష్టం చేశారు. షేర్లు తనకే చెందాలంటూ నా పైనా, నా తల్లి పైనా కేసు వేశారని జగన్ పై ఆరోపణలు చేశారు. “అందుకే నాడు వైఎస్సార్ ఏమన్నారో ఆ విషయాలనే నేను చెప్పాల్సి వచ్చింది. కానీ విజయసాయిరెడ్డితో జగనే ప్రెస్ మీట్ పెట్టించి నా మాటలు అబద్ధాలు అని చెప్పించారు. కొంచెం టైమ్ ఇవ్వండి సర్... నేను కూడా కొంచెం ఆలోచించుకోవాలి అని విజయసాయిరెడ్డి చెప్పినా జగన్ ఒప్పుకోలేదట. ఆ తర్వాత సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అబద్ధమని అమ్మ విజయమ్మ లేఖ రాసి చెప్పారు. ఆ తర్వాత కూడా విజయసాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారంట. విజయసాయిరెడ్డి అందుకు అంగీకరించకపోతే సుబ్బారెడ్డితో మాట్లాడించారు. వైఎస్సార్ బిడ్డ, తోడబుట్టిన చెల్లి అని కూడా చూడకుండా జగన్ దిగజారిపోయారు... నా క్యారెక్టర్ గురించి నీచంగా మాట్లాడించారు. క్యారెక్టర్ గురించి ఇటీవల కొత్త ఫిలాసఫీ చెప్పిన జగన్... క్యారెక్టర్ అనే పదానికి అర్థం ఏంటో మరిచిపోయారు. తన క్యారెక్టర్ ఏంటో జగనే ఆలోచన చేయాలి.వైఎస్సార్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిరెడ్డిపై ఒత్తిడి తెచ్చారు. విజయమ్మ గారికి అన్నీ తెలుసు... నేను అబద్ధాలు చెప్పిన విషయం ఆమె గుర్తిస్తుంది... ..పరువు పోతుంది... వదిలేయండి అన్నా జగన్ ఊరుకోలేదు. ఏ అబద్ధాలు ఎలా చెప్పాలో జగన్ 40 నిమిషాలు డిక్టేట్ చేస్తే విజయసాయిరెడ్డి రాసుకున్నారంట... ఏ అబద్ధాన్ని ఎంత అందంగా చెప్పాలి అని ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి డిక్టేషన్ ఇచ్చారట... ఇదీ, జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్! మేనకోడలు, మేనల్లుడి ఆస్తులు కాజేయాలని కుట్రలు ..చేసిన వ్యక్తి జగన్. జగన్ నైజం ఎలాంటిదో నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను కాబట్టి... విజయసాయిరెడ్డి చెప్పిన మాటలు నాకు ఆశ్చర్యం కలిగించలేదు. రాజశేఖర్ రెడ్డి కొడుకై ఉండి జగన్ ఇంతలా క్యారెక్టర్ దిగజార్చుకోవడం అవసరమా అనిపిం చింది. ఇద్దరు బిడ్డలకు ఆస్తుల్లో సమానమైన వాటా ఉండాలని జగన్ కు, ఆయన భార్యకు తెలిసిన విషయమే. సొంత తల్లిపైనే కేసు పెట్టారు. జగన్, ఆయన భార్య బైబిల్ ముందు పెట్టుకుని వారి క్యారెక్టర్ ఏంటో, ఎంత దిగజారిపోయారో ఆత్మపరిశీలన చేసుకోవాలి” అంటూ షర్మిల వ్యాఖ్యానించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు



ప్రత్తిపాడు (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 7 : ప్రత్తిపాడు మండల పొమ్మంగి గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.శాసనసభ్యురాలు వరపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సదస్సులోఎన్డీఏ కూటమి శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల నుండి పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు.. గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టించిందని, విద్వేషాలతోనే రాష్ట్రంలో పాలన కొనసాగించి, రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేసిందన్నారు.. ఆర్థికంగా , అభివృద్ధి పరంగా ఎంతో వెనుకబాటుపడిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గాడిన పెడుతున్నది అని అన్నారు. పోలవరం, రాజధాని అమరావతి, రైల్వే జోన్, విశాఖ ఉక్కు వంటి అనేక అంశాలలో చంద్రబాబు నాయుడు కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు రాబడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారు అన్నారు.., ప్రత్యేక పరిశీలకు లు గొంప కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు లాంటి దూర దృష్టి గల నాయకులు, పవన్ కళ్యాణ్ వంటి నిబద్ధతగల నాయకులు, మోడీ లాంటి దేశభక్తి గల నాయకులు కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా, ఏ రోడ్డు చూసినా గుంటలు గోతులు కనిపించేవని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారములోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్లకు పునర్ వైభవం వచ్చిందని అన్నారు. . కూటమి ప్రభుత్వం అధికారము లోకీ రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగ యువకులకు అండగా నిలిచిందన్నారు, నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలి అనే లక్ష్యంలో భాగంగా దావోస్ వేదికగా రాష్ట్రానికి అనేక కంపెనీలను ఆహ్వానించిన ఘనత చంద్రబాబుది అన్నారు... కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరము అత్యంత సామాన్యుడని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి , సేవ భావం గల వ్యక్తి అని అలాంటి వారిని శాసనమండలికి పంపించడం ద్వారా ఒక సేవకున్ని ఎన్నుకున్న వారు అవుతారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు మెట్ల రమణబాబు ప్రత్యేక పరిశీలకులు గొంప కృష్ణ, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సింగల్ దేవి సత్య రాజు ఎన్డీఏ కూటమి శ్రేణులు,మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 9, 10, 11 తేదీల్లో మహా సభలు




కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 7 : గత 553 సంవత్సరాలుగా అర్ష, సూఫీ సిద్ధాంతాల స్ఫూర్తితో శ్రీ విశ్వవిజ్ఞాన, విద్య, ఆధ్యాత్మిక పీఠం సర్వమత సమ్మతమైన ఈశ్వర ఏకత్వ ప్రతిపాదనతో ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రభోదిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ విశ్వ మానవ కల్యాణానికి కృషి చేస్తూ ఉందని పిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన, విద్య, ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా పేర్కొన్నారు. పిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన, విద్య, ఆధ్యాత్మిక పీఠం 97వ వార్షిక ఆధ్యాత్మిక మహాసభలు ఈ నెల 9,10,11 తేదీల్లో పిఠాపురం మహారాజా రైల్వే వారధి వద్ద గల పీఠం నూతన ఆశ్రమంలో ఘనంగా జరగనున్నాయి. ఈ మహాసభలకు సంబంధించి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా పీఠం నూతన ఆశ్రమంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ముందుగా సమాచార కేంద్రాన్ని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే పుస్తకాల ప్రదర్శనా స్టాలును పిఠాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జానీబాషా, సీనియర్ జర్నలిస్ట్ తంగిశెట్టి మధుసూదనరావు, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం ప్రతినిధులు ఎన్టీవీ వర్మ, ఆకుల రవితేజ, ఈవేళ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# రోడ్లు లేక అవస్థలు పడుతున్న గిరిజనులు

**మారేడుమిల్లి :** కుందాడ నుండి తూరుమామిడి సుమారు 15కిలోమీ టరులు. తూరు మామిడి నుండి కను మూరు కి 3 కిలోమీటర్ల ఈ గ్రామ స్తులంతా మారేడుమిల్లి %వీ=ూ% ఆఫీసుకు గాని సంతకు కాని వెళ్లాలంటే ప్రాణం పోయి నంత పని అని మూట కన్నం దొర అని అన్నారు.జబ్బు జ్వరాలతో ఉన్నవారు ఆసుపత్రి కి రావాలంటే మారేడు మిల్లి రావాలి లేక రంపచోడవరం రావాలి రోడ్డు లేక మార్గ మధ్యన చనిపోయిన సందర్భాలు ఉన్నా యి.ఈ మధ్య కాలంలోనే కనుమూరి కుర్రాడు చనిపోతే రోడ్డు బాగోలేక పొత్తులూరు కాలువ వరకు అంబులెన్స్ వచ్చి దింపారు అక్కడనుండి జోల కట్టి కర్రలతో బాడీ నీ కనుమూరు తీసుకెళ్లాల్సిన పని వచ్చింది. కూటమి ప్రభుత్వం అంటే మాకు పూర్తి నమ్మకం ఉంది

# కూటమి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కొరకు మెరుగైన విధానాన్ని తీసుకురావాలి

## ఆప్కాస్ కంటే మెరుగైన వ్యవస్థ ఏర్పాటు చేస్తారని నమ్మకంతో ఉన్నాం: ఏపీ సి ఓ ఈ ఏ రాష్ట్ర అధ్యక్షులు కె.సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు




విజయవాడ: ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసినా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కొరకు మరింత మెరుగైన విధానాన్ని తీసుకుని వచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఉద్యోగులకు న్యాయం చేయాలని కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కే సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు,అసోసియేట్ అధ్యక్షులు జి సంపత్ కుమార్, కోశాధికారి రమణమూర్తి కూటమి ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు వారు నిన్నటి రోజున జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వరకు నడపబడుతున్న ఆప్కాస్ వ్యవస్థ రద్దు విషయం చర్చకు వచ్చిన సంగతి, అలాగే వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలు చూసిన అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కూటమి ప్రభుత్వానికి అనేక విషయాలు విన్నవిస్తూ శుక్రవారం అత్యవసరంగా జరుపుకున్న రాష్ట్రకమిటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పత్రికా ప్రకటన విడుదల చేసారు.ప్రస్తుతం నడుస్తున్న వ్యవస్థను రద్దు చేయాల్సి వస్తే మెరుగైన వ్యవస్థను తీసుకుని వచ్చి రాష్ట్రంలో అతి తక్కువ వేతనాలకు కీలక శాఖలో సైతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఔట్సోర్సింగ్ వ్యవస్థను నూతన నియామకాలను అన్ని అధికారాలను ఆయా డిపార్ట్మెంట్లకు అప్పజెప్పే విషయాన్ని అందరూ స్వాగతిస్తున్నామని అయితే మధ్యవర్తులు అనగా ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్పకుండా గత వ్యవస్థ (ఆప్కాస్) కంటే మెరుగ్గా ఉండేటట్లు మంచి వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రస్తుతం ఆప్కాస్ లో ఉన్నవారికి ఇంతవరకు ఆప్కాస్ లో లేకుండా దళారిమధ్య నలిగి పోతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అక్కున చేర్చుకోవాలని వారు కోరారు. మరల దళారీ వ్యవస్థ (ప్రవేటు ఏజెన్సీలు) ఏర్పాటు అయితే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు అధోగతి పాలు అవుతాయని దీనివలన కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అభిప్రాయపడ్డారు.అలా కాకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆయా వ్యవస్థ డిపార్ట్మెంట్లకు ద్వారా నడపడం మంచిదని వారు తెలిపారు.రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో వివిధ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ,స్వెర్స్ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులకు ఏ విధంగా అయితే హెచ్ఆర్ పాలసీ అమలు అవుతుందో ఆవిధంగా అన్ని విభాగాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చే నూతన విధానంలో హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగుల ందరికీ న్యాయం చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యేలు మంత్రుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అలాగే వారి మంత్రి వర్గంపై ఈ రాష్ట్ర ప్రభుత్వంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అపార నమ్మకం ఉందని వారు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వ్యవస్థ అనగా మంచి ఫలితాలు సాధించే వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళ్లడాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల తరఫున స్వాగతిస్తూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నూతన విధానంలో భరోసా భద్రత కల్పిస్తూ న్యాయం చేయాలని కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూటమి ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకుని ఉన్నారని ,మంచి పాలనాధ్యక్షుడిగా పేరున్న ముఖ్యమంత్రి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల చొరవ చూపి గతంలో ఉండే వ్యవస్థ కంటే మెరుగైన వ్యవస్థ ఏర్పాటు చేస్తారన్న రాష్ట్ర ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్లో ఉందని నూతన వ్యవస్థలో ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపే దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రిని,వారి మంత్రివర్గ సహచరులను ఎమ్మెల్యేలను రాష్ట్రంలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం కోరుకున్నట్లు సుమన్ ,సురేష్ బాబు, సంపత్ కుమార్, రమణమూర్తి తెలిపారు.

# ఘనంగా మధ్వ నవమి వేడుకలు



కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 7 : : మధ్వాచార్యులు బదిరికాశ్రమ ప్రవేశ సందర్భంగా నిర్వహించే మధ్వ నవమి వేడుకలు కాకినాడ మధ్వ సభ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు నేతృత్వంలో ఘనంగా జరిగింది. తొలుత చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న మధ్వాచార్యుల విగ్రహానికి మాధ్వ పురోహితులు యాత గిరి మద్వేష్ చే విశేష పూజలు నిర్వహించబడింది. పంచామృతాభిషేకము, మధు అభిషేకము, పుష్పాలంకరణ, సామూహిక మధ్వ గృహస్థుల గోత్ర నామాల సంకల్పం తో కన్నుల పండుగగా జరిగింది. అనంతరం స్థానిక రామారావు పేట లో ఉన్న మధ్వ సభ ప్రాంగణంలో సుధా పండితులు కానుగోవి వాసుదేవా చార్ బహూకరించిన మధ్వాచార్యుల శిలా ప్రతిమకు మధు అభిషేకాన్ని మధ్వ గృహస్థులచే యాదగిరి పరుశురామాచార్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో చేయించారు.అనంతరం మధ్వ పురోహితులు చిల్లరిగ హనుమంత ఆచార్ మరియు యాత గిరి మద్వేష్ ల చే మధ్వాచార్యుల మహిమలను ప్రవచన రూపంలో వివరించారు. అలంకార బ్రాహ్మణులకు నూతన వస్త్రాలను పిఠాపురం మైలవరపు శ్రీనివాసాచార్యులు చే అందజేయగా కమిటీ సభ్యులు బ్రాహ్మణులను సత్కరించారు.కార్యక్రమంలో మధ్వ సభ కమిటీ ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, కోశాధికారి వేముగంటి రాము, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు, చట్టి శ్రీనివాసరావు, టంకశాల సత్యనారాయణ మూర్తి, డాక్టర్ సుసర్ల వెంకటరమణ, సుసర్ల చలపతిరావు, లాయర్ అధరాపరపు మూర్తి, పన్యాల నరసింహారావు బుజ్జి ,దేవరకొండ నరసింహారావు, శ్రీనివాసరావు, యశ్వంతరావు శ్రీనివాసరావు, హుండీ సోదరులు, ఉదయగిరి శేషగిరిరావు, డాక్టర్ పాండ్రంగి రమాదేవి, దేవరకొండ రాంజీ, చొల్లంగి ఆలయ అర్చకులు గండికోట శేషగిరిరావు, బారు గోవిందరావు, నీలిమ కమ్యూనికేషన్స్ అధినేత కాకుల వరకు విజయ్ తో పాటు అధిక సంఖ్యలో మధ్వ గృహస్తులు పాల్గొన్నారు అనంతరం తీర్థప్రసాద కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. శేషగిరిరావు నేతృత్వంలో ఘనంగా జరిగింది. తొలుత చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న మధ్వాచార్యుల విగ్రహానికి మాధ్వ పురోహితులు యాత గిరి మద్వేష్ చే విశేష పూజలు నిర్వ హించబడింది. పంచామృతాభిషేకము, మధు అభిషేకము, పుష్పాలంకరణ, సామూహిక మధ్వ గృహస్థుల గోత్ర నామాల సంకల్పం తో కన్నుల పండుగగా జరిగింది. అనంతరం స్థానిక రామారావు పేట లో ఉన్న మధ్వ సభ ప్రాంగణంలో సుధా పండితులు కానుగోవి వాసుదేవా చార్ బహూకరించిన మధ్వాచార్యుల శిలా ప్రతిమకు మధు అభిషేకాన్ని మధ్వ గృహస్థులచే యాదగిరి పరుశు రామాచార్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో చేయించారు.అనంతరం మధ్వ పురోహితులు చిల్లరిగ హనుమంత ఆచార్ మరియు యాత గిరి మద్వేష్ ల చే మధ్వాచార్యుల మహిమలను ప్రవచన రూపంలో వివరించారు. అలంకార బ్రాహ్మణులకు నూతన వస్త్రాలను పిఠాపురం మైలవరపు శ్రీనివాసాచార్యులు చే అందజేయగా కమిటీ సభ్యులు బ్రాహ్మణులను సత్కరించారు.కార్యక్రమంలో మధ్వ సభ కమిటీ ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, కోశాధికారి వేముగంటి రాము, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు, చట్టి శ్రీనివాసరావు, టంకశాల సత్యనారాయణ మూర్తి, డాక్టర్ సుసర్ల వెంకటరమణ, సుసర్ల చలపతిరావు, లాయర్ అధరాపరపు మూర్తి, పన్యాల నరసింహారావు బుజ్జి ,దేవరకొండ నరసిం హారావు, శ్రీనివాసరావు, యశ్వంతరావు శ్రీనివాసరావు, హుండీ సోదరులు, ఉదయగిరి శేషగిరిరావు, డాక్టర్ పాండ్రంగి రమాదేవి, దేవరకొండ రాంజీ, చొల్లంగి ఆలయ అర్చకులు గండికోట శేషగిరిరావు, బారు గోవిందరావు, నీలిమ కమ్యూనికేషన్స్ అధినేత కాకుల వరకు విజయ్ తో పాటు అధిక సంఖ్యలో మధ్వ గృహస్తులు పాల్గొన్నారు అనంతరం తీర్థప్రసాద కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు.



# ఏపీలో రైలు ప్రయాణికులకు బ్యాడ్‌న్యూస్.. ఈ ఆరు రైళ్ల రద్దు, మరికొన్ని దారిమళ్లింపు

అమరావతి : దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ఆరు రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు. నూజివీడు-వట్లూరు-ఏలూరు మధ్య నాన్-ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో ఈ రైళ్లు రద్దు, దారి మళ్లింపు ఉంటుందన్నారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ రైలు ప్రయాణికులకు బ్యాడ్‌న్యూస్.. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ఆరు రైళ్లు రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. విజయవాడ డివిజన్‌లోని నూజివీడు-వట్లూరు-ఏలూరు మధ్య ఆటోమేటిక్ సెక్షన్ ప్రారంభించేందుకు నాన్-ఇంటర్ లాకింగ్ పనులు చేపట్టారు.. ఈ కారణంగా ఈ నెల 8న ఆరు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లో ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 7, 8 తేదీల్లో 13 రైళ్లను దారి మళ్లించారు. విజయవాడ-రాజమహేంద్రవరం (67202), రాజమహేంద్రవరం-విజయవాడ (67201), కాకినాడ పోర్టు-విజయవాడ(17258), విజయవాడ-కాకినాడ పోర్టు(17257), రాజమహేంద్రవరం-విజయవాడ (67261), విజయవాడ-రాజమహేంద్రవరం (67262) రైళ్లు శనివారం ( ఫిబ్రవరి 8వ తేదీన) రద్దు చేశారు. (ఫిబ్రవరి 7వ తేదీన) బెంగళూరు-గౌహతి (12309), సీఎస్‌టీ ముంబై-భువనేశ్వర్ (11019) రైళ్లను విజయవాడ-గుడివాడ-నిడదవోలు మీదుగా దారి మళ్లించారు. టాటా-బెంగళూరు (12889), ధన్‌బాద్-అలప్పుజ (13351), సంత్రాగచి-చెన్నై సెంట్రల్ (22807), షాలిమార్-చెన్నైసెంట్రల్ (12841), షాలిమార్-హైదరాబాద్ (18045) ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిడదవోలు-గుడివాడ-విజయవాడ మీదుగా దారి మళ్లించారు.అలాగే శనివారం( ఫిబ్రవరి 8వ తేదీన) గుంటూరు-విశాఖపట్నం (17239), సికింద్రాబాద్-సంత్రాగచి (07221), లింగంపల్లి-విశాఖపట్నం (12806), చెన్నైసెంట్రల్-షాలిమార్ (12842) రైళ్లను విజయవాడ-గుడివాడ-నిడదవోలు మీదుగా దారి మళ్లించారు. కాకినాడ పోర్టు-ఎల్‌టీటీ ముంబై (17221), విశాఖపట్నం-గుంటూరు (17240) రైళ్లను నిడదవోలు-గుడివాడ-విజయవాడ మీదుగా దారి మళ్లించారు. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచించారు.మరోవైపు తెలంగాణ నుంచి ఏపీ వైపు వచ్చే కొన్ని రైళ్లు రద్దు చేయగా.. మరికొన్ని దారి మళ్లించారు. ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 30 రైళ్లను వేర్వేరు తేదీల్లో రద్దు చేసినట్లు అధికారులు ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 నుంచి 20 వరకు డోర్నకల్-విజయవాడ, భద్రాచలంరోడ్డు-విజయవాడ ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారు. సికింద్రాబాద్-గుంటూరు (17201/17202) గోల్కొండ ఎక్స్‌ప్రెస్ 11 నుంచి 21 వరకు రద్దు చేశారు. ఈ నెల 10, 11, 15, 18, 19, 20 తేదీల్లో గుంటూరు-సికింద్రాబాద్ (12705/12706) ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు. ఈ నెల 11, 14, 16, 18, 19, 20 తేదీల్లో విజయవాడ-సికింద్రాబాద్ (12713/12714) శాతవాహన ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు. 19, 20 తేదీల్లో సికింద్రాబాద్-విశాఖపట్నం (20834) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 75 నిమిషాలు ఆలస్యంగా.. ఈ నెల 9, 11, 14, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్-తిరుపతి (17406) కృష్ణా ఎక్స్‌ప్రెస్ 90 నిమిషాలు ఆలస్యంగా బయల్దేరుతాయి. ప్రయాణికులు ఈ రైళ్లు రద్దు అంశాన్ని గమనించి జర్నీ ప్లాన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీలో వారందరికీ గుడ్‌న్యూస్.. రూ.8 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని క్రీడాకారులకు చంద్రబాబు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. రాష్టానికి చెందిన క్రీడాకారులకు పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహక నిధులను ఏపీ సర్కార్ తాజాగా విడుదల చేసింది. గత ప్రభుత్వ హయంలో క్రీడాకారులకు ప్రకటించిన ప్రోత్సాహకాలు విడుదల చేయకపో వడంతో.. మంత్రి, శాప్ ఛైర్మన్.. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఏపీలోని క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. క్రీడల్లో వారు సాధించిన ఘనతలకు ప్రకటించిన ప్రోత్సాహకాలను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే గతంలోనే వారికి ప్రోత్సాహకాలు ప్రకటించినా.. నిధులు మాత్రం విడుదల చేయలేదు. గత కొన్నేళ్లుగా ఈ ప్రోత్సాహకాల నిధుల విడుదల పెండింగ్‌లోనే ఉండగా.. ఏపీ క్రీడా శాఖ మంత్రి రామ్‌ప్రసా ద్‌రెడ్డితోపాటు ఏపీ శాప్ ఛైర్మన్ రవి నాయుడు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.గతంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పినా.. అవి వారికి అందలేదని.. కూటమి ప్రభుత్వంలోనైనా వారికి న్యాయం కల్పించాలని సీఎంకు.. మంత్రి, శాప్ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. దీంతో క్రీడాకా రుల ప్రోత్సాహక నిధులను తాజాగా ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. రాష్టంలోని క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ ఛైర్మన్ రవి నాయుడు.. గురువారం అమరావతిలో విలేకర్లతో మాట్లాడారు. గత వైసీపీ హాయంలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.అయితే ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు రాష్టంలోని 224 మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని రవి నాయుడు వివరించారు. అయితే మొత్తం 224 మంది క్రీడాకారులు ఉండగా.. అందులో ఇవాళ 189 మంది క్రీడాకారులకు ప్రోత్సాహక నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ 189 మంది క్రీడాకారులకు గానూ.. రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం గురువారం విడుదల చేసినట్లు శాప్ ఛైర్మన్ స్పష్టం చేశారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ ఛైర్మన్ రవి నాయుడు ధన్యవాదాలు తెలిపారు.మరోవైపు.. ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతోపాటు క్రీడా సంఘాలు కూడా చంద్రబాబు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేశాయి. రాష్టంలోని క్రీడాకారుల సమస్యలను ఇటీవల సీఎం చంద్రబాబు దృష్టికి.. రవి నాయుడు తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సహాకాలు అందజేయలేదని శాప్ ఛైర్మన్ తెలిపారు. దీంతో వందలాది మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొరని చెప్పారు. ఎన్నికలకు కొన్ని రోజుల ముందు "ఆడుదాం ఆంధ్ర" పేరుతో జగన్ సర్కార్.. అట్టహసంగా క్రీడలను ఏర్పాటు చేసిందని.. ఈ కార్యక్రమానికి నిధులు కూడా భారీగానే కేటాయి ంచినట్లు చెప్పారు. కానీ ఈ "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం అంతగా సక్సెస్ కాలేదని.. అంతేకాకుండా ఇందులో భారీ అవినీతి చోటు చేసుకుందంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయని శాప్ ఛైర్మన్ రవినాయుడు వెల్లడించారు.

# రోడ్డుపై పసుపు, కుంకుమ ఆనవాళ్లు.. కట్ చేస్తే.. పోలీసుల ఎంట్రీతో దెబ్బకు షాక్!

అమరావతి : కృష్ణా జిల్లా చిన్న ఓగిరాల గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ముఠాగా ఏర్పడి ప్రజా ప్రతినిధులను భయబ్రాంతులకు గురి చేస్తున్న మాయాగాళ్ల గుట్టురట్టు చేశారు పోలీసులు. క్షుద్రపూజలు చేసి చంపేస్తామని ప్రజలను మోసం చేసి భయపెట్టే గ్యాంగ్‌ను ఉయ్యూరు రూరల్ పోలీసులు పట్టుకున్నారు.చిన్న ఓగిరాల గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీకి చెందిన యెనిగండ్ల కుటుంబరావు, వైసీపీకి చెందిన పాలడుగు శివజ్యోతి రాజకీయ ప్రత్యర్థులు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కుటుంబరావు భార్య సర్పంచ్‌గా గెలుపొందారు. ఈ క్రమంలో చేతబడి చేయించి ప్రత్యర్థిని చంపాలని శివజ్యోతి పన్నాగం పన్నారని ఆరోపించారు కుటుంబరావు కుటుంబసభ్యులు. ఇందుకోసం విజయకుమార్ అనే వ్యక్తిని ఆశ్రయించారు. దీంతో లంకె మణికంఠ స్వామితో క్షుద్రపూజలు చేయించాలని ఇద్దరూ ప్లాన్ చేశారు. ఇందుకోసం విజయ్‌కుమార్‌కు 13 లక్షలు, మణికంఠస్వామికి శివజ్యోతి 2 లక్షల రూపాయలు ఇచ్చారని కుటుంబరావు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కుటుంబరావు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోగి దిగిన పోలీసులు.. కుట్ర మొత్తాన్ని బయటపెట్టారు. విజయ్ కుమార్, మణికంఠ, చిట్టినేని అరుణ కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో కుటుంబరావు ప్రత్యర్థులు చిట్టినేని అరుణ కుటుంబం కూడా ఇన్‌వాల్వ్ అయ్యినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే ఇలాంటి మూఢనమ్మకాలను మోసపోవద్దని ప్రజలకు పోలీసులు సూచిస్తున్నారు.

# వైఎస్ జగన్‌కు విజసాయిరెడ్డి కౌంటర్!.. ఒక్క ట్వీట్‌తో అంతా చెప్పేశారు



అమరావతి :వైఎస్సార్‌సీపీ నుంచి బయటకు వెళ్లిన ఎంపీలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కౌంటర్ ఇచ్చారు. తమ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో విజయసాయిరెడ్డితో కలిపి బయటకు వెళ్లింది నలుగురని.. రాజకీయాల్లో విశ్వసనీయత, వ్యక్తిత్వం, క్యారెక్టర్ ఉండాలన్నారు. ఇవన్నీ పక్కన పెట్టి ప్రలోభాలతో, భయపడో వెళితే ఏం చేస్తామన్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలకు విజయసాయిరెడ్డి కౌంటర్ ఇస్తూ ట్వీట్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ నుంచి ముఖ్యమైన నేతలు ఒక్కొక్కరిగా బయటకు వెళు తున్నారు. నాలుగు ఎంపీలు కూడా తమ పదవులకు రాజీనామా చేశారు.. పార్టీని వీడారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీలో కీలక నేతగా ఉన్న విజయసాయిరెడ్డి కూడా తన ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో విజయసాయిరెడ్డి రాజీనామా అంశంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయ ఉండాలని.. ప్రలోభాలకు లొంగకూడదన్నారు. ఈ క్రమంలో విజయసాయిరెడ్డి పేరును కూడా ప్రస్తావించారు. ఈక్రమంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు.'వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు అణువు లోను లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నా'అంటూ విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు విజయసాయి పేరు ప్రస్తావించకుండా కౌంటరిచ్చారనే చర్చ జరుగుతోంది. అలాగే విజయసాయిరెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేసిన రోజు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తాను వ్యక్తిగత కారణాలతోనే ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అదే విషయాన్ని ఇప్పుడు ట్వీట్ చేశారు.వైఎస్సార్‌సీపీకి చెందిన నలుగురు ఎంపీలు పార్టీని వీడటంపై వైఎస్ జగన్ స్పందించారు. రాజకీయాల్లో క్రెడిబిలిటీ ఉండాలని.. ఫలానా వాళ్లు 'మా నాయకులు' అని కాలర్ ఎగరేసుకునేలా ఉండాలన్నారు. బయటకు వెళ్లే ప్రతీ రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని.. భయపడో, ప్రలోభాలకు లొంగోలేకుంటే రాజీపడి అటు పోతే విశ్వసనీయత సంగతి ఏంటి అని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని.. ఐదేళ్లు కష్టపడితే మళ్లీ 'మనకు' టైం వస్తుందన్నారు. విశ్వసనీయత ముఖ్యం.. అది ఎవరికైనా వర్తిస్తుందన్నారు. తమ రాజ్యసభ సభ్యుల్లో సాయిరెడ్డితో కలిపితే పోయింది నలుగురని.. రాజకీయాల్లో ఉన్నప్పుడు విశ్వసనీయతకు అర్థం తెలిసి ఉండాలన్నారు. 'మనంతట మనమే ప్రలోభాలకు లొంగో, భయపడో రాజీపడి అటువైపు పోతే మన వ్యక్తిత్వం, విలువ, విశ్వసనీయత ఏంటి? సాయిరెడ్డికైనా, పోయిన ముగ్గురు ఎంపీలకైనా ఇంకా ఒకరో ఇద్దరో పోతే వాళ్లకైనా అంతే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇవాళ ఉందీ అంటే వారివల్ల కాదు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతోనే ఉంది' అన్నారు.

# ఏపీ ప్రజలకు భారీ ఉపశమనం.. విద్యుత్ ఛార్జీలపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు




అమరావతి :ఏపీ ప్రజలకు భారీ ఉపశమనం కలిగించే వార్త వినిపించారు సీఎం చంద్రబాబు. విద్యుత్ ఛార్జీలు పెంచుతారంటూ గత కొన్ని రోజులుగా జరుగుతున్న వార్తలకు సీఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచేది లేదని చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చారు. దీంతో.. ఏపీ ప్రజలకు భారీ ఉపశమనం కలగనుంది. మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలు చర్చకు రాగా.. అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రోజున జరిగిన మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా.. అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2019కు ముందు నీరు- చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ.900 కోట్లు క్లియర్ చేయాలంటూ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అలాగే 2019కి ముందున్న ఇండ్ల బకాయిలు కూడా క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ఇంఛార్జ్ మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు వీటిపై దృష్టి పెట్టాలని చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు.. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖపై సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఎవరైనా పనుల కోసం వచ్చినప్పుడు వారికి తేలికగా పనులు అయ్యే విధంగా చూడాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. బోగస్ పాస్ పుస్తకాలు, నకిలీ రిజిస్ట్రేషన్లపై.. మంత్రులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు మరీ మరీ చెప్పినట్టు తెలుస్తోంది.మరోవైపు.. రెన్యువబుల్ ఎనర్జీలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్టు సీఎం వివరించారు. ఈ నేపథ్యంలో గ్రౌండింగ్ మీద దృష్టి పెట్టాల్సి ఉందని తెలిపారు. అనంతపురం జిల్లాలో కస్టమ్స్ విభాగం.. ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై దృష్టి పెట్టమని వెల్లడించారు. అధికారులకు సైతం శిక్షణ అవసరం ఉందన్నారు. ఇక్కడ కూడా ఒక ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దానివల్ల అధికారులు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేందుకు ఛాన్స్ ఉంటుందని తెలిపారు. సూర్య గర్, కుసుమ పథకాలు తీసుకొచ్చామని పేర్కొన్న చంద్రబాబు.. వాటి ద్వారా మనకు కొంత వరకు విద్యుత్ వస్తుందన్నారు.ఇదిలా ఉంటే.. విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచడానికి వీలు లేదని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాల్సి ఉందని తెలిపాపు. డీఆర్సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వానికి రావాల్సిన నగదుకు సంబంధించిన వివారాలు ఆ మీటింగుల్లో తెలుసుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో.. ఏపీ ప్రజలకు భారీ ఉపశమనం కలగనుంది. గత కొన్ని రోజులుగా ఏపీలో విద్యుత్ ఛార్జీలు పెరగనున్నాయన్న వార్తలకు మొత్తానికి ఓ సమాధానం దొరికినట్టయింది.

# విజయవాడ దుర్గమ్మకు కాసుల వర్షం.. ఆదాయం ఎన్ని కోట్లంటే



అమరావతి : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించారు. ఆలయంలోని మల్లికార్జున మండపం ఆరో అంతస్తులో లెక్కించగా.. నగదు రూపంలో రూ.2,28,81,128 ఆదాయం వచ్చింది. అలాగే బంగారం 328 గ్రాములు, వెండి 3 కిలోల 480 గ్రాములు, విదేశీ కరెన్సీ కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా ఆదాయం వచ్చింది. ఆలయంలో హుండీల లెక్కింపును ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్, డిప్యూటీ ఈవో రత్నరాజు పర్యవేక్షించారు.విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మకు భారీగా హుండీ ఆదాయం సమకూరింది. ఈ మేరకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయలోని మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించారు. రూ.2,28,81,128 ఆదాయం వచ్చిందని.. అలాగే 328 గ్రాముల బంగారం, 3.480 కిలోల వెండి వస్తువుల్ని భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్నారని ఆలోయ ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. విదేశీ కరెన్సీ విషయానికి వస్తే.. ఒమన్ బైసాలు 2000, అమెరికన్ డాలర్లు 158, యూఏఈ ధీర్హామ్స్ 130 కెనడా డాలర్లు 115, ఇంగ్లాండ్ పౌండ్లు 65, సింగపూర్ డాలర్లు 55, కువైట్ దీనార్లు 30, సౌదీ రియాల్స్ 5 భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించారు. ఇక ఆన్‌లైన్లో రూ.78,333 ఆదాయం వచ్చింది. దుర్గమ్మ ఆలయంలో కానుకల లెక్కింపును దేవాదాయ శాఖ కమిషనర్, ఈవో రామచంద్రమోహన్ పర్యవేక్షించారు. ఈ ఏడాది జనవరి 21 నుంచి ఈనెల 5వరకు 16 రోజులకు ఈ ఆదాయం సమకూరి ంది.మరోవైపు విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఈవోని నియమించాలంటూ దేవాదాయ శాఖ కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. దుర్గమ్మ ఆలయానికి పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో పరిపాలనపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. కమిషనర్ తన నివేదికలో పేర్కొన్నారు. ఈ ఫైల్ ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరగా.. సమర్థవంతమైన అధికారిని దుర్గగుడి ఈవోగా నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ వీఐపీ దర్శనాలు చేయించి ఉద్యోగుల సొంత అకౌంట్‌లలో డబ్బుల్ని జమ చేసిన విషయంలో ఐదుగురు ఉద్యోగులపై ఈవో రామచంద్రమోహన్ చర్యలు తీసుకున్నారు. ఇటీవల తనిఖీల్లో ఈ వీఐపీ దర్శనాల వ్యవహారం బయటకు వచ్చింది.. వీరిలో ఒకరిని ఈవో పట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతర్గత విచారణ జరిపిన తర్వాత ఇద్దరు శాశ్వత ఉద్యోగులను సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురు ప్రైవేటు ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనపై మరింతగా దర్యాప్తు జరిపి ఇంకొంతమందిని తొలగించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఈవో రామచంద్ర మోహన్.

# వైసీపీలో చేరిన శైలజానాథ్, జగన్ హామీ - చేరికల లిస్టులో నెక్స్ట్..!

అమరావతి : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ వైసీపీలో చేరారు. మాజీ సీఎం జగన్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కొద్ది రోజులుగా శైలజానాథ్ వైసీపీలో చేరుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ రోజు అధికారికంగా తన మద్దతు దారులతో కలిసి శైలజానాథ్ వైసీపీలో చేరారు. జగన్ రాజకీయ విధానాలు నచ్చి పార్టీలో చేరానని.. ప్రస్తుత ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని శైలజానాథ్ చెప్పుకొచ్చారు. మరి కొందరు కాంగ్రెస్ ముఖ్యులు వైసీపీలో చేరుతారని పేర్కొన్నారు.మాజీ మంత్రి శైలజానాథ్ వైసీపీలో చేరారు. శింగనమల నుంచి శైలజానాథ్ రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచారు. వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో మంత్రిగా పని చేసారు. కాంగ్రెస్ పీసీసీ చీఫ్ గానూ వ్యవహరించారు. కొద్ది రోజులు క్రితం మాజీ సీఎం జగన్ తో శైలజానాథ్ భేటీ అయ్యారు. పార్టీలో చేరిక పైన చర్చించారు. ఈ రోజు తన అనుచరులతో కలిసి శైలజానాథ్ వైసీపీ లో చేరారు. వైసీపీ ప్రజల తరుపున పోరాడుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేక మొదలైందని..ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను అవలంబిస్తోందని విమర్శించారు. కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు.తాను జగన్ నాయకత్వంలో పని చేసేందుకు సిద్దంగా ఉన్నానని శైలజానాథ్ చెప్పారు. కాంగ్రెస్ నుంచి మరికొందరు నేతలు వైసీపీలోకి వస్తారని చెప్పుకొచ్చారు. ఎవరెవరు వస్తారనేది తాను ఇప్పు డే చెప్పలేన్నారు. తనకు జగన్ ఏ బాధ్యత అప్పగించినా తన శక్తి మేరకు పనిచేస్తనని స్పష్టం చేసారు. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. రాయలసీమలో ప్రజల కష్టాలు తీర్చేందుకు తన వంతు పనిచేసానని వెల్లడించారు. రాజకీయాలు ప్రజా ప్రయోజ నాల కోసం చేయాలే కానీ ఆర్థిక ప్రయోజనాల కోసం కాదని వ్యాఖ్యానించారు. కాగా, శైలజానాథ్ కు పార్టీలో కీలక పదవి ఇచ్చేందుకు జగన్ సిద్దమైనట్లు సమాచారం.

# స్కూల్ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. ఫిబ్రవరి 26, 27 రోజుల్లో వరుస సెలవులు వస్తున్నాయ్!



అమరావతి :కొత్త ఏడాది ప్రారంభం నుంచే తెలుగు రాష్ట్రాల్లోని విద్యా సంస్థలకు భారీగా సెలవులు వచ్చాయి. ఇప్పటికే న్యూఇయర్, సంక్రాంతితోపాటు ఇతర సెలవులంటూ జనవరి నెల మొత్తం జాలీగా గడిచిపోయింది. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రస్తుతం విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. మరోవైపు ఫిబ్రవరి నెలలో కేవలం ఆదివారాలు తప్ప మరే సెలవులు లేవు. ఈ నెలలో నాలుగు ఆదివారాలతో పాటు శివరాత్రి పండగ సెలవు మాత్రమే ఉంది. ఈ 5 రోజులు కాకుండా ఫిబ్రవరి నెల సెలవుల జాబితాలో మరో సెలవు కూడా చేరే అవకాశం కనిపిస్తుంది. అందుకు కారణం.. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలే కారణం. ఇప్పటికే ఆయా స్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా నామనేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. గ్రాడ్యుయేట్ తో పాటు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల సందర్భంగా ఆయా జిల్లాలోని స్కూళ్లకు పోలింగ్ రోజున సెలవు రానుంది.గ్రాడ్యుయేట్ ఉద్యోగులు, స్కూల్ టీచర్లు ఈ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా ఫిబ్రవరి 27న స్కూళ్లకు సెలవు ఇవ్వాల్సిందే. గతంలో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజున సెలవు ప్రకటించిన సర్కార్.. ఈసారి కూడా సెలవు ఇచ్చే అవకాశం ఉంది. ఇక మరోవైపు ఫిబ్రవరి 26వ తేదీన శివరాత్రి పండగ వస్తుంది. ఆ రోజు పబ్లిక్ హాలిడే కాబట్టి సెలవు వస్తుంది. దీంతో ఫిబ్రవరి 26, 27 రెండ్రోజులు సెలవులు రానున్నా యి.శివరాత్రి తర్వాత తెలంగాణతో పాటు ఏపీలో.. రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి. దీంతో తెలంగాణలో ఈ జిల్లాల్లో సెలవురానుంది. అటు ఏపీలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ స్థానాలకు, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు జరిగే ఈ జిల్లాల్లోని విద్యాసంస్థలకు సెలవు వుంటుంది.

# అడవి సమీపాన పోలీసుల తనిఖీలు.. ఓ కారులో కనిపించింది చూడగా..



అమరావతి : అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం కొమిటోని చెరువు దగ్గర ఆకస్మిక తనిఖీల్లో 185 దుంగలను పట్టుకున్నారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. ఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో అటవీ శాఖ సిబ్బందితో కలసి ఆపరేషన్ నిర్వహించారు. సానిపాయ అటవీ ప్రాంతంలో కొమిటోని చెరువు దగ్గర ముందుగా కారు, మోటారు సైకిల్ గుర్తించారు. ఈ క్రమంలో అక్కడ తనిఖీలు నిర్వహించగా ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ స్మగ్లర్లు పట్టుబడ్డారు. 8 మందిని పోలీసులు పట్టుకోగా మిగిలినవారు పరారయ్యారు. స్మగ్లర్లు తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వారి నుంచి వివరాలు సేకరించిన పోలీసులు.. కర్నాటక హొసాస్కోట తాలుకా కటికనిల్లి నీలగిరి తోటలో దాచి ఉంచిన 185 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్మగ్లింగ్‌లో కింగ్ పిన్‌గా ఉన్న స్మగ్లర్లను అరెస్టు చేసేందుకు దర్యాప్తు చేస్తున్నారు.

# 42 ఏళ్ల తర్వాత మహత్తర ఘట్టం.. మూడు రోజుల పాటు కాళేశ్వర ముక్తేశ్వరస్వామి క్షేత్రంలో మహా కుంభాభిషేకం



హైదరాబాద్: సుమారు 42 సంవత్సరాల తర్వాత జరుగుతున్న మహా కుంభాభిషేకానికి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి క్షేత్రం ముస్తాబైంది. ఆ మహోత్తర ఘట్టానికి ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 7 నుంచి మూడు పాటు ఈ మహత్తర ఘట్టం జరుగనుంది.. ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ మహోత్తర ఘట్టాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా పొరుగు రాష్ట్రాలకె చెందిన వేలాది మందిగా భక్తులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వెలసిన 1982లో కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి మహా కుంభాభిషేకం జరిగింది. మళ్లీ 42 ఏళ్ల తర్వాత అలాంటి అద్భుత ఘట్టం జరగబోతుంది. నేటి నుండి మూడు రోజులపాటు అంటే ఫిబ్రవరి 7, 8 , 9 తేదీలలో ఈ శత చండి మహారుద్ర సహస్రఘట్టాభిషేక, కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.. ఈ విశేష కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు..మూడు రోజుల వేడుకల్లో భాగంగా 1,180 కలశాలతో అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పుష్కరఘాట్ వద్ద పుణ్య స్నానాలు ఆచరించి వేడుకల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శుక్రవారం(ఫిబ్రవరి 7) ఉదయం మంగళ వాయిద్యాలతో పేద స్వస్తి వాచకములు, గణపతి పూజ, గోపూజ, పున్నవచనము, రక్షాబంధనం, పంచగవ్య పాషణం, అఖండ జ్యోతి ప్రజ్వలన, యాగశాల ప్రవేశంతో మహా కుంభాభిషేకానికి అంకురార్పణ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల వరకు దేవతాస్థాపన పూజలు హెూమాలు, చండీ పారాయణం నిర్వహిస్తారు.మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు వివిధ పూజా కార్యక్రమాలు జరుగుతాయి. మరుసటి రోజు శనివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు ప్రాతఃసూక్త మంత్ర పఠనం, ప్రాతఃకాల పూజలు, చండీ పారాయణం, మహా రుద్రాభిషేకం జరుగుతుంది. మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం 6:30 వరకు హారతి మంత్రపుష్పం, చతుర్వేదసేవలు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేస్తారు. 9వ తేదీ ఆదివారం ఉదయం అసలు ఘట్టం ఉంటుంది.. ఉదయం 7:30 నుంచి 10 గంటల వరకు ప్రాతఃకాల పూజలు రుద్ర వాహనం, జయాధులు బలి ప్రధానం, మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నలభై రెండు నిమిషాలకు మహా కుంభాభిషేకం, హారతి ఆశీర్వచనం నిర్వహిస్తారు. వేద పండితులు, రుత్వికులు గోపురం పైకి ఎక్కెలా ప్రత్యేకంగా మెట్లు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 10:42 నిమిషాలకు కుంభాభిషేకంలో భాగంగా పీఠాధిపతులు, వేద పండితులు ప్రధాన దేవా అర్చకులు మెట్ల ద్వారా పైకి వెళ్లి అభిషేకాలు చేస్తారు. ఆలయానికి చెందిన నాలుగు గోపురాలను శుద్ధికరణ నిర్వహిస్తారని ఆలయ అధికారులు తెలిపారు.కుంభాభిషేకం జరిగే ఈ మూడు రోజులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. నిర్వాహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యలు కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహా కుంభాభిషేకం కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చే భక్తులు పుష్కర ఘాట్ వద్ద పుణ్యస్నానాలు ఆచరించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# మంత్రుల్ని చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారా ? సీనియర్లలో ఆ టెన్షన్..!




అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది నెలలవుతోంది. ఈ ఎనిమిది నెలల్లో ప్రభుత్వం పాలనలో కుదురుకుంది. అయితే మంత్రులు మాత్రం తమ శాఖలపై పట్టు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కొందరు మాత్రం ఇప్పటికే తమ శాఖలపై పట్టు పెంచుకుని రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రులకు ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ఇచ్చే స్తున్న సీఎం చంద్రబాబు.. తాజాగా ర్యాంకులు కూడా బహిరం గంగానే విడుదల చేశారు. ఇందులో తనకు ఆరో స్థానం, కుమారుడు లోకే ష్ కు ఎనిమిదో స్థానం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పదో స్థానం ఇచ్చారు. ఈ జాబి తాలో సీనియర్ మంత్రి ఎన్ఎ ండీ ఫరూక్ కు మొదటి స్థానం, జూని యర్ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు చివరి స్థానం దక్కాయి. అయితే ఈ ర్యాంకుల్ని డిసెంబర్ వరకూ ఉన్న గణాంకాల ఆధారంగా ఇచ్చా రని చెప్పారు. ఇందులో ఫైళ్ల క్లియరెన్స్ వేగం ఆధారంగా ర్యాంకులు ఇచ్చారని కూడా చెప్పారు. అయితే కారణాలు ఏవైనా ఇలా బహిరంగంగా మంత్రుల పనితీరును ప్రజల్లో పెట్టడం మంచిదా కాదా అన్న చర్చ జరుగుతోంది.ఈ నేపథ్యంలో అసలు చంద్రబాబు ఇలా బహిరంగంగా మంత్రుల ర్యాంకింగ్స్ బయటపెట్టడం వెనుక వారిని ఓ విషయంలో ప్రిపేర్ చేసేందుకే అన్న చర్చ మొదలైంది. అదే కేబినెట్ ప్రక్షాళన. రెండు నెలల క్రితం త్వరలో మంత్రివర్గంలోకి జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబును తీసుకుంటానని చంద్రబాబు ఓ ప్రకటన విడుదల చేసారు. అప్పటి నుంచి కేబినెట్ ప్రక్షాళనపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇందులో నాగబాబు కేబినెట్లోకి వచ్చేస్తారని ఓసారి, రాకుండా ఎంపీగా వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని మరోసారి వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేబినెట్ ప్రక్షాళన మాత్రం ఖాయమని తేలిపోయింది.దీంతో మంత్రుల్ని ఆ దిశగా సిద్ధం చేయడమే చంద్రబాబు టాస్క్ గా మారినట్లు అర్థమవుతోంది. ముఖ్యంగా నిన్నటి ర్యాంకుల్లో చివరి స్థానంలో ఉన్న జూనియర్ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై చంద్రబాబు అసంతృప్తి పలు సందర్భాల్లో కనిపిస్తూనే ఉంది. అదే సమయంలో పలువురు సీనియర్ మంత్రులు కూడా వెనుకబడి ఉన్నట్లు ర్యాంకులు స్పష్టం చేశాయి. అయితే ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పడం ద్వారా కేబినెట్ ప్రక్షాళనలో వీరి పేర్లు కూడా ఉండొచ్చన్న సంకేతాల్ని చంద్రబాబు ఇచ్చారని చెబుతున్నారు. ఫైనల్ గా పనితీరు బాగోలేకపోతే ఎవరినీ ఉపేక్షించబోమన్న సంకేతం చంద్రబాబు ఇచ్చారని అంటున్నారు.

# షిర్డీ వెళ్లే తెలుగు భక్తులకు బిగ్ అలర్ట్..!



అమరావతి :షిర్డీ సాయి సంస్థాన్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రసాదాలయ నిర్వహణలో కీలక మార్పులు అమల్లోకి తెచ్చింది. సాయి దర్శనం తర్వాత ఉచిత భోజన టోకెన్లను అందించడానికి ఏర్పాట్లు చేసింది. టోకెన్ల ద్వారానే ప్రసాదం సదుపాయం అమలు చేస్తోంది. తాజాగా చోటు చేసుకున్న కొన్ని ఘటనలతో ఈ మార్పులు చేస్తున్నట్లు ట్రస్టు ప్రకటించింది. ఇక నుంచి టోకెన్ లేని వారిని ప్రసాదాలయంలోకి అనుమతిం చమని సంస్థాన్ సీఈవో వెల్లడించారు.షిర్డీ సాయి సంస్థాన్ కొత్త నిర్ణయాలను అమల్లోకి తెచ్చింది. ప్రధానంగా ప్రసాదాలయంలోకి ఎంట్రీ విషయంలో కొత్త నిర్ణయం తీసుకుంది. ప్రసాదాలయంలోకి మద్యపానం, ధూమపానం, నేర ప్రవృత్తి ఉన్నవారిని అరికట్టేందుకు టోకెన్ వ్యవస్థను అమలు ప్రారంభించింది. షిర్డీలో నిత్యం దాదాపు 50 వేల మంది భక్తులు ఉచిత ప్రసాదం స్వీకరిస్తారు. ఈ ప్రసాదాలయం సాయి బాబా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే, కొద్ది రోజులుగా ప్రసాదం స్వీకరణ కోసం వస్తున్న కొందరితో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో, ట్రస్టు బోర్డు అక్కడకు వస్తున్న వారి పైన నిఘా పెట్టింది. కాగా, భక్తులు కాకుండా ఇతరులు వస్తున్నారని గుర్తించారు.దీంతో, అటు వంటి వారికి ప్రవేశం లేకుండా టోకెన్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సాయిబాబా దర్శనం అనంతరం బయటకు వచ్చే భక్తులకు సాయి ప్రసాదాలయంలో ఉచిత భోజన టోకెన్?తో పాటు విభూది, బూందీ ప్రసాదాన్ని అందిస్తున్నారు. ఒకవేళ దర్శనానికి ముందే భోజనం చేయాలనుకునే భక్తులకు ప్రసాదాలయంలో ఉచితంగా టోకెన్లు అందించేలా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో నడిచే రెండు ఆస్పత్రుల రోగులు, వారి కుటుంబీకులకు వసతి ఏర్పాట్లు చేస్తామని వివరించారు.కొద్ది రోజుల క్రితం షిర్డీ సాయి సంస్థాన్ కు చెందిన ఇద్దరు ఉద్యోగులు హత్యకు గురయ్యారు. ఈ ఘటనతో సంస్థాన్ అధికారులు అప్రమత్తం అయ్యారు. అందులో భాగంగా ప్రసాదాల యంలోకి వచ్చే వారి విషయంలో నియంత్రణ దిశగా చర్యలు చేపట్టారు. టోకెన్ విధానం తప్పని సరి చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. పెద్ద సంఖ్యలో ప్రసాదాలయంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండానే సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేసారు. వెంటనే ఈ విధానం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

# Sparking smile: Lessons from a children's elocution competition

From innovative tech-based ideas to timeless acts of kindness, the young participants presented thoughtful solutions that left me inspired about what truly makes us happyLast week, I had the privilege of being on the panel of judges for an elocution competition for students, with the topic 'The Perfect Solution to Make People Smile More.' It was an intriguing subject-one very close to my heart-because I am the kind of person who smiles a lot. A lot more than people sometimes care to respond to or reciprocate. On the street, in the metro, in the building gallery, during my walk-almost anyone I can get eye contact with, whether stranger or friend, gets a smile. It is the most inexpensive gift I can offer, regardless of whether it is valued or not. It's a heart-felt gesture that could be the very thing someone needs to make their day. The children who participated came up with some remarkable ideas-everything from making a smile a commodity that fetches monetary rewards or other tangible benefits to evoking emotional points that deeply resonated with the empathy in me. Given that the contest was called "Pitch Perfect," the students brought forth many innovative concepts to make people smile, many of which revolved around technology. It was fascinating to imagine how new-age devices could inspire smiles, but I couldn't help wondering-do we really need tools and gadgets to smile? Can't we simply find natural reasons for it? Can't we create genuine moments that make people's eyes crinkle at the corners authentically?As I waited for those ideas to unfold, I felt a gentle discomfort with the implicit belief that nothing happens these days without gadgets. But then came a few gems that emphasised the importance of compassion, empathy, and kindness as part of our daily lives-powerful ingredients for sparking smiles. This is what I want the younger generation to embody-an attitude that encourages them to be better people each day, spreading smiles through simple acts of kindness, rather than relying solely on innovations.I was deeply moved by what some of the children shared. When I asked one young participant what act of kindness he had done that day to make someone smile or brighten their day, his answer was simple yet profound: "I told my mother how yummy the breakfast was, and it made her very happy."My takeaway from the experience was this: the new generation is competitive, full of energy



to beat the odds and rise to the top in life. But it is also brimming with humaneness and rationality, qualities nurtured by the guidance of teachers, parents, and mentors. As they navigate the pressures of becoming super achievers, they still understand that the roots of happiness and peace lie in kindness and compassion. As is my habit, I often ask my students if they enjoy going to school and, if so, why. The answer I invariably hear is they like school not because of what they learn in class, but because of their friends. This sometimes makes me question my belief that schools and universities should be temples of learning-platforms for young minds to ignite and soar.Their answer also makes me wonder if there's more to be desired in how we mould our students. Have we focused too much on academic excellence at the cost of soul-nurturing education? Perhaps we need to spend less time teaching children skills to thrive in a competitive world and more time preparing them to be compassionate, kind-hearted individuals who bring joy to those around them.This competition, with all its innovation and spirited energy, reminded me that the most profound solutions to making people smile often lie in the simplest of acts: a word of appreciation, a compliment, a smile shared.As we look toward a future increasingly driven by technology, let's not lose sight of what makes us truly human. It's the little things that have the power to make the world a little brighter.

# Mahakumbh: Spiritual fervour meets economic revival

This edition of Mahakumbh is not only the world's largest religious congregation but also a showcase of Uttar Pradesh's evolving economic prowess and cultural magnificenceOver 3 crore devotees, both national and international, taking a holy dip on the debut day of Mahakumbh in Prayagraj, has just validated what we have been saying for the past several months. In terms of scale and grandeur, this edition of Mahakumbh would not only be the largest religious congregation on the planet. But it would also remain unmatched for a very long time. We estimate that it will eventually have around 400 million visitors (more than double the previous edition). But won't be surprised if the actual number exceeds our expectations, by a modest margin. Elaborate arrangements would be an understatement.A more apt term would be epic-scale preparations. Yes, this is what went into this grand event which we would like to be remembered forever. The UP government had sanctioned more than 540 projects to create world-class amenities at an estimated expenditure in the vicinity of Rs 7,000 crore. You go to the site and you will notice a sprawling new city ( covering 4,000 hectares) has been set up which has over 1.5 lakh tents and all basic amenities including advanced medical centres and distinct pockets for businesses.There is hardly any name ( big or small) in the consumer-facing business that you will find missing in action at the holy site serving the devotees with their offerings. On a cumulative basis,



we are expecting a generation of economic activities worth Rs 2 lakh crore or over $24 billion which is simply staggering.The security architecture created for this mega event is powered by artificial intelligence (AI), which is an added feature. Our objective has been simple. We wanted to create a site that would be the best possible amalgamation of religious fervour of the highest order and modern amenities of the best class. And from the initial response of the visitors, we seem to have succeeded to a large extent. It would be no exaggeration to say that we have spared no effort in ensuring that this grand religious event assumes an unmatchable character. This was our core focus right from day one of the planning stage as we knew that Mahakumbh this time would also be leaving a host of critical messages for the world. In symbolic terms, at a time when the geo-political turbulence is quite evident and religious intolerance is raising its head in many corners of the world, the Mahakumbh in Prayagraj is yet another occasion to prove the richness of our Sanatani heritage which is rooted in the philosophy of co-existence and welfare of the humanity.With thousands of foreign devotees ( not only NRIs but devotees from other nationalities and religions too) expected to arrive at the holy site and experience the magnificence of Bharat's religious strength, the show has to also offer them a glimpse of the world's ancient society being in a serious resurgent mode.The event has to intrinsically validate our subtle claim of global leadership in several spheres. There is one more critical message that we wish to emanate from Mahakumbh this time. And that pertains to the growing economic prowess of Uttar Pradesh. From being in the disparaging 'Bimaru' state club till the recent decade, the turnaround in the state's economic fortune would be quite evident at the site for which we have left no stone unturned. That millions of visitors should carry the impression of a modern and thriving economy is indeed an objective.We have been working quite hard in reviving the state's economy since 2017 trying to put it in the leader's club ( among states) in the country. There has been a slew of policy and regulatory interventions which have delivered positive results. We are the third largest economy (state-wise) which has an impressive share of over 8 per cent in the national GDP. The annual growth of the state's economy in the last seven-eight years has been to the tune of 11 per cent, among the highest in the country. Despite being a landlocked state, we have a share of around 5 per cent in the national exports which has facilitated our defining Marketing Development Assistance scheme.This year, we will be announcing a new export policy that will take into consideration the new business opportunities (for the next five years) emerging from a far superior infrastructural base. We today have the largest rail network in the country, 38 per cent expressways' share of the national kitty, four international and nine domestic airports. Further, seven new airports are under construction including the world-class Jewar Airport which will be unveiled soon. To energise grassroots economies, one of our major initiatives has been: the one-district-one-product scheme. Launched in 2018, this scheme seeks to identify the specific USP product of 75 districts and help the local stakeholders take that business to the next level with all-round support (training to marketing) from government agencies. Since the inception of the scheme, we have supported over 1,33,472 artisans across the state.The efforts to give a decisive rejig to the state economy have considerably paid off, propelling us to commit to further pushing our growth momentum and becoming a $1 trillion economy in the not-so-distant future. This is the core objective of our economic salvation route, which we have been pursuing for quite some time. And I am quite confident, that the visitors to Mahakumbh this time, will also have a sufficient glimpse of it.

# A recipe for catastrophe

The ethnic cleansing of Gaza is not only a crime against humanity but also a geopolitical disaster in the makingDonald Trump's proposal to take over Gaza and forcefully relocate its Palestinian residents has been met with an overwhelming wave of international condemnation. Leaders across the globe, from the United Nations to key US allies such as Jordan and Egypt, have firmly rejected the plan, calling it an act of 'ethnic cleansing' that would destabilise the entire region. Apart from being a morally repugnant and inhumane suggestion, Trump's vision for Gaza is doomed to backfire, not only by igniting further unrest but also by damaging US alliances and deepening the ongoing conflict. Trump's idea of 'owning' Gaza and resettling its 2.3 million residents elsewhere is not a spontaneous thought. It echoes long-standing discussions within the Israeli far right, where forced Palestinian displacement has been promoted as a means to secure Israeli territorial ambitions. Trump's embrace of this agenda is unsurprising given his strong ties to Israel's far-right politicians and his past decisions that have systematically undermined Palestin ian sovereignty, such as moving the US embassy to Jerusalem and cutting aid to Palestinian refugees.The response from regional allies has been unequivocally negative. Jordan's stability is crucial to US interests in the region, and forcing the country to absorb another wave of refugees could have disastrous consequences. Egypt, which shares a border with Gaza, has also dismissed the plan, with its government warning that forced displacement would violate peace agreements and threaten national security. Any attempt to push Palestinians into the Sinai Peninsula would risk dragging Egypt into direct conflict, further complicating an already volatile situation. Saudi Arabia, yet another trusted US friend who has been a key player in US diplomatic efforts in the West Asia, has issued a strong rebuke of the plan, emphasising that any forced transfer of Palestinians would violate international law. However, the biggest danger of Trump's plan is that it can spur terrorism globally. Trump's plan, if enacted, would only fuel more extremism and conflict. The displacement of millions of Palestinians would create a new humanitarian crisis, radicalising those affected and providing extremist groups with powerful narrative for recruitment. History has shown that forcibly uprooted populations do not disappear quietly—instead, they often turn to resistance, armed struggle, or insurgency. Furthermore, any US military involvement in enforcing such a plan would likely draw direct opposition from other world powers such as Russia and China, fuelling more tension across the world. Trump's motivations appear to be a combination of political opportunism and ideological alignment with Israel's most extreme factions. Why Trump is doing it? By introducing a radical and controversial proposal, he shifts attention away from his legal troubles and domestic political challenges. The ensuing chaos allows him to portray himself as a decisive leader taking bold action, even if the plan is utterly impractical and morally indefensible.


# Streamline currency and coinage system to reduce confusion

The circulation of coins in multiple sizes creates considerable confusion. Implementing a standardised approach to currency would improve efficiencyPresently there are three sizes each in coins of denominations of rupees one and two, creating big confusion amongst members of the public. One-rupee coin is in circulation in diameters of 20, 22 and 25 mms, while coins in denominations of rupees two in circulation are 23, 25 and 27 mms. Such nearing or same sizes of coins in denominations of rupees one and two cause big confusion. To remove all confusion, the central government should stop minting two-rupee coins at least for the time being. Practically only varying sizes of two-rupee coins create confusion.The System should be that either coins or currency notes should only be issued in any of the denominations. Weights of coins in denominations of rupees 1, 2, 5, 10 and 20 respectively should be rationalised in round figures of 3, 4, 6, 8 and 10 gms respectively. The size of currency notes was changed after the year 1967 between the years 2016 to 2019 after a new currency set was issued due to the demonetisation of old currency notes of rupees 500 and 1000 on 08.11.2016. Reserve Bank of India (RBI) should ensure that, currency-size if required to be changed, may be done in one go for notes of all denominations. With the printing of notes in denominations of rupees 1 and 10 already discontinued, the printing of rupees 20 notes should also be discontinued after coins of this denomination are now popular in circulation, thus paving the way for the new smaller-sized currency of rupees 50, 100, 200 and 500 but retaining colours of these notes same respectively in different denominations to avoid confusion amongst members of the public.Plastic currency (then for ten-rupee notes) was stated to be issued long back by the then Union Minister of State for Finance Namo Narain Meena on 12.03.2013 in a written reply in Rajya Sabha. But it was never implemented. Plastic currency prevailing in several countries is found



successful in increasing the lives of currency note manifolds. Fifty-rupee currency notes of plastic may be issued on an experimental basis. If the idea becomes successful, then currency notes of all other denominations can be issued in plastic currency.These steps will reduce the cost of currency circulation. Smaller packs of 100 coins in each denomination should be always made available in plenty at all branches of various private and public sector banks and in all post offices for ease of normal public.Bigger packs can have twenty small packs of 100 coins each thus having a uniform bigger pack size of 2000 coins in each denomination rather than as at present in confusing pack sizes of 2000 and 2500 coins. It is observed that even bigger bank branches equipped with currency chests usually do not have coins of desired denominations. Unwanted coins of rupee-two denominations are however always available, thus making gimmick popularity of two-rupee coins. Selling coin-bags of new coins and also new packs of currency at a premium should be altogether banned. These are openly sold at a heavy premium depending on demand and supply. Re-introduced one-rupee note packs of 100 on 06.03.2015 never-never reached at bank-counters for public distribution, but were always available right from 06.03.2015 at heavy premium with private dealers of new currency. Only very few were aware that one-rupee notes were re-issued on 06.03.2015 after being discontinued two decades back. Significa ntly, only one-rupee notes bear the signature of a secretary-rank officer of the central government, while notes in all other denominations bear the signature of the RBI governor. One-rupee note was re-issued for the bureaucratic craze to sign these notes. Even though the printing of one-rupee notes has since been discontinued, enquiry should be initiated on the re-issue of these one-rupee notes on 06.03.2015 with existing print-stock sold by RBI as souvenirs in attractive plastic-packs so that government rather than currency dealers may earn as premium on one-rupee notes.The first silver-alloy commemorative coin with a face-value of rupees ten in independent India was made available for the general public at face-value right from the date of issue on 02.10.1969 on Gandhi's Birth Centenary. Metal value at that time in silver-alloy coins used to be about half the face value.This practice continued for several years. But later the practice was changed to have a face-value much less than the prevailing metal value. For example, silver-alloy commemorative coins issued on 24.12.2018 to mark the birth-anniversary of late Prime Minister Atal Bihari Vajpayee had a face-value of just rupees 100 whereas the metal value of the coin even at the time of issue was multiple times the face value. It should be ensured that these coins may be issued on face-value by making it say rupees 1000 with metal-value being about half of the face value of the coin.However, to prevent fake and duplicate coins, these high-value silver-alloy coins can be packed in tamper-proof plastic-packs with serial numbers. Commemorative coins whenever issued, should be in all commonly circulated denominations like rupees one, five, ten and twenty also so that the occasion may be commemorated by the masses also through the issue of commemorative coins. Official commemorative gold coins of five and ten gms with 80 per cent gold and 20 per cent silver in face values of rupees 5000 and 10000 respectively can also be issued in attractive tamperproof plastic packs with serial numbers.Only one (say costliest Proof category) coin-set with all denominations of coins issued on the occasion should be simultaneously released for afford coin-collectors at convenient distribution including all RBI offices, selected bank branches (private and public sector), all political counters right from the date of issue rather through cumbersome procedure of advance-booking with booking started much later after date of issue of commemorative coins with actual delivery of coin-sets still later at times after about a year. Information received under the RTI Act reveals that at times commemorative coin sets are booked only in some hundreds.All such steps will tremendously increase the sale of commemorative coins and coin-sets thus generating appreciable revenue-earning since such high-value coins and coin-sets never come into circulation. First-ever sale counter for commemorative silver-alloy coins was opened on 20.01.2020 at the office of Security Printing and Minting Corporation of India Limited (SPMCIL) at Jawahar Vyapar Bhawan (Janpath - New Delhi) with some coin sets put on direct sale without any advance-booking.But just one sale-counter in a big country with a population of 140 crores is not enough. The sale of coin sets should also be through credit and debit cards. The sale of round-shaped silver or gold coins prepared in the private sector should then be banned to further prevent the manufacture of fake and duplicate coins. A Division Bench at Madurai of Madras High Court on 04.02.2021 had recommended considering printing a photo of Netaji Subhash Chandra Bose on currency notes.An altogether new series of currency notes should be issued in different denominations with a note of each denomination having a photo of one pre-independence hero who might have expired before indepen dence to avoid political controversies. Likewise, photos of different dignitaries can be embossed on commonly-circulated coins of different denominations.







## కోహ్లీ ఇన్.. జైస్వాల్ ఔట్! ఇంగ్లండ్‌తో రెండో వన్డే ఆడే భారత తుది జట్టు ఇదే!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముంగిట ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్దమైంది. ఆదివారం కటక్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. గురువారం నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో సమష్టిగా రాణించిన టీమిండియా 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన విషయం తెలిసిందే. రెండో వన్డేలోనూ ఇదే జోరును కొనసాగించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు అనవసర తప్పిదాలతో ఓటమిపాలైన ఇంగ్లండ్.. రెండో వన్డేలో ఎలాగైన విజయం సాధించాలని భావిస్తోంది.

**కోహ్లీ రీఎంట్రీ..**

తొలి వన్డేలో సరైన కాంబినేషన్‌తో బరిలోకి దిగి విజయాన్నందుకున్న టీమిండియా.. రెండో మ్యాచ్‌కు తుది జట్టులో స్వల్ప మార్పులు చేసే అవకాశం ఉంది. మోకాలి నొప్పితో చివరి నిమిషంలో తొలి వన్డేకు దూరమైన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. కటక్ వన్డేతో రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఒకవేళ అతను అందుబాటులోకి వస్తే యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై వేటు పడనుంది. కోహ్లీ స్థానంలో జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో హాఫ్ సెంచరీ నమోదు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోసారి నంబర్ 4లో తన విలువ ఏంటో తెలియజేశాడు.

**జైస్వాల్‌పై వేటు..**

ప్రస్తుతం అతన్ని తప్పించలేని పరిస్థితి నెలకొంది. కాబట్టి కోహ్లీని ఆడించాలంటే జైస్వాల్‌పై వేటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేస్తారు. విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చవద్దని భావిస్తే రెండో వన్డేలోనూ కోహ్లీ బెంచ్‌కు పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి. మిగతా లైనప్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహులే కొనసాగనున్నాడు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం అక్షర్ పటేల్‌ను అప్‌ది ఆర్డర్ ఆడించనున్నారు.బౌలింగ్ విభాగంలో వరుణ్ చక్రవర్తీని ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెడుతారు. మహమ్మద్ షమీకి రెస్ట్ ఇస్తే అర్ష్‌దీప్ సింగ్ తుది జట్టులోకి వస్తాడు. కానీ బౌలింగ్ విభాగాన్ని మార్చే అవకాశాలు పెద్దగా లేవు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ప్రయోగాలు చేయాలని భావిస్తే మాత్రం రిషభ్ పంత్‌ను కూడా ఆడించవచ్చు.

**ఇంగ్లండ్‌తో రెండో వన్డే.. భారత్ తుది జట్టు (అంచనా)**:
రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తీ, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ

## కోహ్లీ ఫిట్‌గా ఉంటే నేను ఆడేవాడిని కాదు: శ్రేయస్ అయ్యర్

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఫిట్‌గా ఉంటే తనకు తుది జట్టులో చోటు దక్కేది కాదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. కోహ్లీ స్థానంలో ఆడే అవకాశాలు ఉన్నాయని కెప్టెన్ రోహిత్ శర్మ లేట్ నైట్ చెప్పాడని, దాంతో అప్పటి వరకు సినిమా చూస్తున్న తాను వెంటనే పడుకున్నానని తెలిపాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో గురువారం నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో డేంజరస్ ఫిల్ సాల్ట్‌ను రనౌట్ చేసిన అయ్యర్.. బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 19 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును దూకుడైన బ్యాటింగ్‌తో ఆదుకున్నాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 94 పరుగులు జోడించాడు.%ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. 'అదో ఫన్నీ స్టోరీ. గత రాత్రి నేను ఓ సినిమా చూశాను. ఆ మూవీ కోసం ఆలస్యంగా నిద్రపోవాలనుకున్నా. కానీ నాకు కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి ఫోన్ వచ్చింది. 'నువ్వు రేపు ఆడే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మోకాలికి వాపు వచ్చింది. రెడీ ఉండు'అని చెప్పాడు. వెంటనే నేను సినిమా ఆపేసి పడుకున్నాను.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.దేశవాళీ క్రికెట్‌తో తన ఫిట్‌నెస్, బ్యాటింగ్ మెరుగైందని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.'ఇంగ్లండ్ బౌలర్లు నాకు ఎక్కువగా షార్ట్ పిచ్ డెలివరీలు వేసారు. నేను వారి పేస్‌ను ఉపయోగించి షాట్స్ ఆడాలనుకున్నాను. వీలైనంత వరకు బంతిని గాల్లోకి పంచించాలనుకున్నాను. ఎందుకంటే పవర్ ప్లేలో ఫీల్డ్ మొత్తం సర్కిల్ లోపలే ఉంది. దాంతోనే దూకుడుగా ఆడాను. దేశవాళీ క్రికెట్ ఆడటం నాకు కలిసొచ్చింది.నా ఇన్నింగ్స్ అప్రోచ్ ఎలా ఉండాలనే విషయంపై ఓ అవగాహన వచ్చింది. నా ఆలోచన విధానం మెరుగైంది. నైపుణ్యాలు కూడా మెరుగయ్యాయి. ఎప్పటికప్పుడు మనల్ని మనం అప్ గ్రేడ్ చేసుకుంటూ ఉండాలి. దేశవాళీ క్రికెట్ ఆడటం వల్ల నా ఆట తీరుతో పాటు ఫిట్‌నెస్ కూడా ఎంతో మెరుగైంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. శుభ్‌మన్ గిల్(96 బంతుల్లో 14 ఫోర్లతో 87 ), అక్షర్ పటేల్(47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52 ) శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీలతో రాణించారు.

# 'తండేల్' మూవీ రివ్యూ

**నటీనటులు: నాగచైతన్య-సాయిపల్లవి-దివ్య పిళ్లై-ఆడుగలం నరేన్-కరుణాకరన్-పృథ్వీ తదితరులు**

**సంగీతం: దేవిశ్రీ ప్రసాద్**

**ఛాయాగ్రహణం: శ్యామ్ దత్**

**కథ: కార్తీక్**

**నిర్మాత: బన్నీ వాసు**

**స్క్రీన్ ప్లే-దర్శకత్వం: చందూ మొండేటి**




'లవ్ స్టోరీ' తర్వాత నాగచైతన్య-సాయిపల్లవి కలయికలో తెరకెక్కిన చిత్రం.. తండేల్. గీతా ఆర్ట్స్ బేనర్లో చందూ మొండేటి ఈ చిత్రాన్ని రూపొందించాడు. మంచి పాటలు.. చక్కటి ప్రోమోలతో విడుదలకు ముందు మంచి బజ్ తెచ్చుకున్న చిత్రమిది. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

**కథ:** రాజు (నాగచైతన్య) శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన కుర్రాడు. సముద్రంలో చేపల వేటకు వెళ్లడం అతడి కుటుంబానికి తరతరాలుగా వస్తున్న వృత్తి. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ అతనూ అదే పని చేస్తాడు. ఈ క్రమంలో జాలరుల బృందానికి నాయకుడైన తండేల్ అవుతాడు. అతడికి సత్య (సాయిపల్లవి) అంటే ప్రాణం. ఆమెకూ అతనంటే అంతే ఇష్టం. కానీ సముద్రంలో వేటకు వెళ్లే వాళ్ల ప్రాణాలకు గ్యారెంటీ లేని పరిస్థితుల్లో రాజును ఆ పని మానేయమని అడుగుతుంది సత్య. కానీ అందుకతను ఒప్పుకోడు. ఓ సందర్భంలో సత్య ఎంత పట్టుబట్టినా వినకుండా వేటకు వెళ్తాడు. ఈ క్రమంలో అతను.. తన బృందం పాకిస్థాన్ అధికారులకు చిక్కుతారు. మరి అక్కడి నుంచి రాజు బృందం తప్పించుకుందా లేదా.. అతణ్ని బయటికి తీసుకురావడానికి జరిగిన ప్రయత్నాలేంటి.. చివరికి రాజు-సత్య కలిశారా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** చూడ్డానికి చక్కగా అనిపించే ప్రేమ జంట.. నిజంగా వీళ్లిద్దరూ ప్రేమికులా అనిపించేలా వారి మధ్య పండిన కెమిస్ట్రీ.. మంచి ఫీల్ ఉన్న ప్రేమ సన్నివేశాలు.. మళ్లీ మళ్లీ వినాలనిపించే పాటలు.. అందమైన విజువల్స్.. ప్రేమికుల మధ్య బలమైన సంఘర్షణకు దారి తీసే ఒక సమస్య.. దాని చుట్టూ ఒక డ్రామా.. ఒక ప్రేమకథ పండడానికి ఇంతకంటే ఏం కావాలి? 'తండేల్'లో ఇవన్నీ ఉన్నాయి. 'తండేల్' గురించి చిత్ర బృందం చెప్పింది ఏదీ అతిశయోక్తి కాదనిపించేలా సాగే ప్రథమార్ధం.. ఈ చిత్రాన్ని బెస్ట్ లవ్ స్టోరీల్లో ఒకటిగా నిలబెట్టడానికి బలమైన పునాది వేసేట్లే కనిపిస్తుంది. కానీ ఈ ప్రేమకథకు దేశభక్తి కోణం జోడించి దీని రీచ్ పెంచడానికి చేసిన ప్రయత్నం అందుకు ఉపయోగకపడకపోగా.. లవ్ స్టోరీలో ఉన్న ఫీల్ ను కొంచెం దెబ్బ తీసి 'తండేల్' స్థాయిని తగ్గిస్తుంది. సినిమాలో హైలైట్ గా నిలుస్తుందని అనుకున్న పాకిస్థాన్ ఎపిసోడ్ అంచనాలకు తగ్గట్లుగా లేకపోవడం 'తండేల్'కు మైనస్. అయినా సరే.. దాన్ని మరిపించే ప్లస్సులు ఈ సినిమాలో ఉన్నాయి.

'తండేల్' నిజంగా జరిగిన కథకు కొంచెం డ్రామా జోడించి తీసిన సినిమా. చందూ మొండేటి బృందం ఈ సినిమా తీయడానికి ప్రేరేపించిన అంశం.. పాకిస్థాన్ జలాల్లోకి వెళ్లిపోయి ఆ దేశంలో రెండేళ్ల పాటు చిక్కుకుపోయిన శ్రీకాకుళం జాలర్ల బృందం ఎన్నో ప్రయత్నాల తర్వాత స్వస్థలానికి చేరడంలో ఉన్న డ్రామానే. వినడానికి చాలా ఎగ్జైటింగ్ గా అనిపించే విషయమిది. ఈ రియల్ ఎపిసోడ్ చుట్టూ ఓ ఊహాజనిత ప్రేమకథను అల్లి సినిమాగా మలిచింది చిత్ర బృందం. ఐతే అందరి దృష్టినీ ఆకర్షించిన వాస్తవ కథ కంటే.. చందూ అండ్ టీం అల్లిన ప్రేమకథ ఇందులో హైలైట్ కావడమే ఆశ్చర్యం కలిగించే విషయం. తెలుగు తెరపై ఎన్నో ప్రేమకథలు చూశాం కానీ.. సముద్ర తీరంలో చేపలు పట్టుకుని బతికే కుటుంబాలకు చెందిన ఓ అబ్బాయి-అమ్మాయి మధ్య తీర్చిదిద్దిన ఈ లవ్ స్టోరీ ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుంది. ఎప్పుడూ చూసే ప్రేమ సన్నివేశాలే ఈ బ్యాక్ డ్రాప్ వల్ల భిన్నంగా అనిపిస్తాయి. పాటల్లో.. నేపథ్య సంగీతంలో.. విజువల్స్ లో లవ్ ఫీల్ ఉప్పొంగుతుండగా.. లీడ్ పెయిర్ మధ్య చక్కటి కెమిస్ట్రీ కూడా వర్కవుటై 'తండేల్' ప్రేమకథ ప్రేక్షకులను అలరిస్తుంది. తాను చేసే వృత్తిని ఎంతో ఇష్టపడే హీరో.. ప్రమాదకరమైన ఆ వృత్తి వల్ల అతడికి ఏమవుతుందో అన్న భయంతో ఆ పనిని వదిలేయమనే హీరోయిన్.. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య సంఘర్షణతో డ్రామా రక్తి కడుతుంది. ఈ సంఘర్షణ ఇలా సాగుతుండగా.. హీరో పాకిస్థాన్లో చిక్కుకోవడంతో కథ మరింత రసకందాయంలో పడ్డట్లవుతుంది.

పాకిస్థాన్ ఎపిసోడ్ ను కొంచెం సెన్సిబుల్ గా డీల్ చేసి ఉంటే.. 'తండేల్' స్థాయే వేరుగా ఉండేది. కానీ అక్కడ హీరోయిజం ఎలివేట్ చేయడానికి.. దేశభక్తి యాంగిల్ హైలైట్ చేయడానికి ప్రయత్నించడంతో 'తండేల్' రూటే మారిపోయింది. అప్పటిదాకా ఎంతో సున్నితంగా.. వాస్తవికంగా సాగుతున్న కథన శైలిలో ఓవర్ ద టాప్ స్టయిల్లో సాగే పాకిస్థాన్ ఎపిసోడ్ ఇమడలేకపోయింది. ఇంటర్వెల్ నుంచి వేరే సినిమా చూస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. అటు పాకిస్థాన్లో.. ఇక్కడ ఇండియాలో జరిగే విషయాలేవీ అంత ఎగ్జైటింగ్ గా అనిపించవు. పనిగట్టుకుని 'తండేల్'ను చెడగొడుతున్న ఫీల్ కలుగుతుంది. పాకిస్థాన్ ఎపిసోడ్ ను డీల్ చేసిన తీరు చూస్తే.. మాస్ కు నచ్చేలా సినిమా రీచ్ పెంచడానికి చేసిన ప్రయత్నంలా కనిపిస్తుంది. కానీ అది అంతగా వర్కవుట్ కాలేదు. పాకిస్థాన్ సమస్య రావడానికి ముందే హీరో హీరోయిన్ల మధ్య వచ్చే సంఘర్షణలో ఉన్న బలమైన ఎమోషన్.. ఆ తర్వాత అంత పెద్ద సమస్య వచ్చినపుడు మిస్ కావడం 'తండేల్' సరైన దారిలో నడవట్లేదనడానికి సూచిక. ఎడబాటులో హీరో హీరోయిన్ల వేదనకు అద్దం పట్టేలా బలమైన ఎమోషనల్ సీన్లు లేకపోవడం ఇంకో మైనస్. అవతల సాయిపల్లవి లాంటి పెర్ఫామర్ ఉండగా.. మంచి ఎమోషనల్ సీన్లు పడి ఉంటే ప్రేక్షకుల గుండెలు బరువెక్కేవి. ఈ అవకాశాన్ని దర్శకుడు సరిగా ఉపయోగించుకోలేదు. ఐతే పాకిస్థాన్ ఎపిసోడ్ ముగింపు దశ నుంచి సినిమా మళ్లీ దారిలో వస్తుంది. హీరో బృందం రిలీజవుతున్న దశలో వచ్చే ఒక మలుపు దగ్గర్నుంచి మళ్లీ డ్రామాను రక్తి కట్టించడానికి ప్రయత్నించారు. ముగింపు సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి.

చివరికొచ్చేసరికి.. సగం వరకు సాగిన ప్రేమకథే.. మధ్యలో బ్రేకుల్లేకుండా చివరి వరకు సాగిపోయి ఉంటే బాగుండన్న భావన కలుగుతుంది. ఐతే కొన్ని ప్రతికూలతలున్నప్పటికీ ప్రేమకథలను ఇష్టపడేవారికి 'తండేల్' మంచి ఛాయిసే. ఈ మధ్య వచ్చిన భిన్నమైన ప్రేమకథల్లో ఒకటిగా దీన్ని చెప్పొచ్చు.

**నటీనటులు:** అనుకున్నట్లే 'తండేల్'కు నాగచైతన్య-సాయిపల్లవి జోడీ ప్రధాన ఆకర్షణగా మారింది. ఇద్దరిలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనలేం. వీళ్లిద్దరినీ విడి విడిగా కూడా చూడలేం. అంత బాగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ పండింది. చైతూ జాలరిగా మేకోవర్ అయిన తీరు చాలా బాగుంది. కేవలం అవతారం మార్చుకోవడమే కాదు.. బాడీ లాంగ్వేజ్.. యాస.. అన్నింట్లోనూ మార్పు చూపించాడు. ఎక్కడా ఓవర్ ద బోర్డ్ వెళ్లకుండా కొలిచినట్లు నటించాడు. సాయిపల్లవి గురించి చెప్పేదేముంది.. ఆమె ప్రేమిస్తుంటే పులకింతకు గురవుతాం. బాధ పడుతుంటే.. కదిలిపోతాం. తన భావోద్వేగాలన్నింటినీ ప్రేక్షకులు ఫీలయ్యేలా చేయగలిగింది. పాత్ర తాలూకు మానసిక సంఘర్షణను హావభావాలతో చూపించిన తీరు అద్భుతం. కానీ ద్వితీయార్ధంలో ఆ పాత్ర నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తాం. సినిమాలో కీలక పాత్రల్లో నటించిన తమిళ ఆర్టిస్టులు ఆడుగలం నరేన్.. కరుణాకరన్ బాగా చేశారు. పృథ్వీ కూడా ఓకే. 'మంగళవారం' ఫేమ్ దివ్య పిళ్లై కూడా ఆకట్టుకుంది. జబర్దస్త్ మహేష్.. మిగతా ఆర్టిస్టులు కూడా బాగా చేశారు.

**సాంకేతిక వర్గం:** దేవిశ్రీ ప్రసాద్ చాన్నాళ్ల తర్వాత సంగీత దర్శకుడిగా వంద శాతం ఔట్ పుట్ ఇచ్చిన సినిమాగా 'తండేల్'ను చెప్పొచ్చు. ఈ కథ విని అతను చాలా ఎగ్జైట్ చేసిన పాటల్లాగా అనిపిస్తాయి 'బుజ్జితల్లీ'.. 'హైలెస్సో'.. ఈ రెండు పాటల చిత్రీకరణ కూడా చాలా బాగుంది. ఈ పాటల థీమ్స్ ను బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం కూడా వాడుకుని ప్రేమ సన్నివేశాల్లో మంచి ఫీల్ తీసుకొచ్చాడు దేవి. పాటలు.. నేపథ్య సంగీతం విషయంలో వేలెత్తి చూపడానికి లేదు. శ్యామ్ దత్ ఛాయాగ్రహణం కూడా చాలా బాగుంది. ఆర్ట్ వర్క్.. వీఎఫెక్స్ కూడా ఓకే. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. సినిమా చాలా రిచ్ గా తెరకెక్కింది. కార్తీక్ అందించిన కథలో బలం ఉంది. దానికి చందూ మొండేటి ఆసక్తకిరమైన స్క్రీన్ ప్లే రాసుకున్నాడు. శ్రీకాకుళం నేపథ్యంలో అథెంటిగ్గా ఈ కథను నరేట్ చేశాడు. యాస దగ్గర్నుంచి అన్ని విషయాల్లో శ్రద్ధ పెట్టిన విషయం తెరపై కనిపిస్తుంది. చైతూ-సాయిపల్లవి జంట నుంచి చందూ బెస్ట్ ఔట్ పుట్ రాబట్టుకున్నాడు. వాళ్లిద్దరి మధ్య ప్రేమ సన్నివేశాలా చాలా బాగా డీల్ చేశాడు. ఒక్క పాకిస్థాన్ ఎపిసోడ్ విషయంలో మాత్రం అతను డిఫరెంట్ అప్రోచ్ తో వెళ్లాల్సిందనిపిస్తుంది. ద్వితీయార్ధం మీద ఇంకొంచెం శ్రద్ధ పెట్టి ఉంటే.. 'తండేల్' వేరే స్థాయి సినిమా అయ్యేది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM